ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 15.04.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజలను సాధికారులను చేయడమే ప్రభుత్వ పరిపాలన సిసలైన లక్ష్యమని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు.

2. పశ్చిమ బెంగాల్ లో బిజెపి ప్రభుత్వం ఏర్పడగానే గూర్ఖా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని బిజెపి సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

3. పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ దేశంలో ఎల్పీజి పంపిణిలో ఎటువంటి అవాంతరాలు ఎదురుకాకుండా ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది.

4. 2025-26 10వ క్లాస్ బోర్డ్ పరీక్షల ఫలితాలను సీబీఎస్సీ ఈరోజు విడుదల చేసింది.

**EVE VP – GOVERNANCE**

ప్రజలను సాధికారులను చేయడమే ప్రభుత్వ పరిపాలన సిసలైన లక్ష్యమని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. న్యూఢిల్లీలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 72వ సంస్థాపక వేడుకల్లో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సమాజంలోని ఏ ఒక్క వర్గమూ, ఏ ఒక్క ప్రాంతమూ అభివృద్ధి నుంచి వంచితులు కాకూడదని పేర్కొన్నారు. సమ్మిళిత, సమర్ధవంత, భవిష్యత్ అభిముఖ వికసిత్ భారత్ సాధనలో కృత్రిమ మేధ బలమైన సాంకేతిక ఉపకరణం కాగలదని వేడుకలో భాగంగా ఇచ్చిన 5వ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వార్షిక సంస్మరణ ప్రసంగంలో

పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారిక ఏఐ భాషా వేదిక భాషిణిని ఉఠంకిస్తూ... ఈ వేదిక సమ్మిళిత ప్రభుత్వాన్ని భాషా పరమైన సాధికారతకు ఉపకరిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... ప్రభుత్వరంగ అధికారులకు కృత్రిమ మేధలో శిక్షణను అందించేందుకు ఐఐపిఏ కీలక సంస్థగా నిలుస్తోందని ప్రశంసించారు. సంక్లిష్టమైన సాంకేతికతలను సులభంగా వినియోగించుకునేందుకు సరళ్ ఏఐ పోర్టల్ ను ప్రారంభించామని చెప్పారు.

NSD

**EVE - AMIT SHAH - KOLKATA**

పశ్చిమ బెంగాల్ లో బిజెపి ప్రభుత్వం ఏర్పడగానే గూర్ఖా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని బిజెపి సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. వాతావరణం అనుకూలించని పరిస్థితిలో హెలికాప్టర్ ల్యాండ్ కాకపోవడంతో డార్జిలింగ్, లిబాంగ్ లోని గోర్ఖా స్టేడియంలో ఏర్పాటైన బహిరంగ సభనుద్దేశించి అమిత్ షా అంతర్జాల మాధ్యమం ద్వారా ప్రసంగించారు. డార్జిలింగ్ కొండ ప్రాంతాల్లో ప్రజాస్వామ్యయుతంగా చేపట్టిన ఆందోళనలను అణిచివేసే ఉద్దేశంతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గోర్ఖలపై తప్పుడు కేసులు నమోదు చేశారని అమిత్ షా ఆరోపించారు. గోర్ఖల సమస్యలకు శాశ్వత రాజకీయ పరిష్కారం కనుగొనే దిశగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మధ్యవర్తిని నియమించినట్లు అమిత్ షా వెల్లడించారు.

NSD

**N. BENGAL ELECTION CAMPAIGN**

శాసనసభ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్ లోని ఉత్తర ప్రాంతంలో ఈరోజు ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది. ముఖ్యమంత్రి, తృణముల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఈరోజు సిలిగురిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడుతూ... కేంద్రం లోని బిజెపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వరుసగా నాలుగోసారి కూడా రాష్ట్ర ప్రజలు తమ పార్టీనే ఎన్నుకోగలరన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఇక బిజెపి సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రి

అమిత్ షా ఈరోజు ఉత్తర బెంగాల్ లో నాలుగు బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. 5 వందల పడకల క్యాన్సర్ ఆసుపత్రి, ఐఐఎం, ఐఐటి, స్పోర్ట్స్ యూనివర్శిటి సహా తేయాకు రంగ రవాణ, పర్యాటక రంగాలకు అధిక ప్రాముఖ్యాన్ని ఇవ్వనున్నామని చెప్పారు. స్థానిక ప్రభుత్వం ఉత్తర బెంగాల్ ప్రాంతాన్ని చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు.

బైట్ ... అమిత్ షా

ఇక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాల్డాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు.

NSD

**GOVT-WEST ASIA BRIEF (Early)**

పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ దేశంలో ఎల్పీజి పంపిణిలో ఎటువంటి అవాంతరాలు ఎదురుకాకుండా పలు చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలియజేసింది. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర్ మంత్రిత్వ శాఖ సమావేశంలో పాల్గొన్న పెట్రోలియం, సహజ వాయువు సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా గ్యాస్ సిలిండర్ల పంపిణిలో ఇబ్బందులు ఎదురైనట్లు తమకు సమాచారం అందలేదని చెప్పారు. ఎల్పీజీ సిలిండర్ల ఆన్ లైన్ బుకింగ్ 98 శాతానికి చేరుకుందని, ఓటిపి ద్వారా నిర్ధారణ జరిగిన అనంతరం 93 శాతం డెలివరిలు జరుగుతున్నాయని చెప్పారు. అక్రమ లావాదేవీలను నిరోధించేందుకు 2 వేల పైచిలుకు దాడులను నిర్వహించామని, 58 ఎల్పీజీ పంపిణి దారులను సస్పెండ్ చేశామని చెప్పారు.

బైట్ ... సుజాత శర్మ

ఇదే సమావేశంలో పాల్గొన్న ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ రజనీష్ మాట్లాడుతూ... మంత్రిత్వ శాఖకు చెందిన ఉద్యమ్ పోర్టల్ లో 20 లక్షలకు పైగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని చెప్పారు.

బైట్ ... రజనీష్

NSD

**REV CBSE - 10TH RESULTS**

2025-26 10వ క్లాస్ బోర్డ్ పరీక్షల ఫలితాలను సీబీఎస్సీ ఈరోజు విడుదల చేసింది. పరీక్షకు హాజరైన వారిలో 93.70% ఉత్తీర్ణత సాధించారని, గతేడది కంటే ఇది 0.04% అధికమని సీబీఎస్సీ తెలియజేసింది. ఇక అమ్మాయిలు 94.9% మేర ఉత్తీర్ణత సాధించగా అబ్బాయిలు 92.69% ఉత్తీర్ణతను సాధించారు ట్రాన్స్ జెండర్ విద్యార్థులు 87.5% విజయాన్ని నమోదు చేశారు ఇక 99.79 ఉత్తీర్ణత శాతంతో విజయవాడ త్రివేండ్రం రీజియన్లు అగ్రస్థానంలో నిలువగా చెన్నై 99.58%తో రెండవ స్థానంలో నిలిచింది గుహతి 87.5% ఉత్తీర్ణతతో కడపటి స్థానంలో ఉంది. Cbse.gov.in, results.cbse.nic.in, cbseresults.nic.in అధికారిక వెబ్ సైట్ల ద్వారా విద్యార్థులు ఫలితాలను తెలుసుకోవచ్చు, అంతేకాక డీజీ లాకర్ ఉమంగ్ యాప్ ల ద్వారా కూడా ఫలితాలను పొందవచ్చని, తాము చదివిన పాఠశాలల వద్ద కూడా ఫలితాలను గురించి తెలుసుకోవచ్చని సీబీఎస్సీ విద్యార్థులకు సూచించింది.

NSD

**BIHAR:**

బీహార్లో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వానికి సంబంధించి ఈరోజు మంత్రివర్గాల కేటాయింపు జరిగింది. ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి సాధారణ పరిపాలన, హోం వ్యవహారాలు సహా 29 మంత్రిత్వ శాఖల బాధ్యతను స్వీకరించనుండగా, ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ చౌదరి శాసనసభ వ్యవహారాలు, జల వనరులు సహా 10 మంత్రిత్వ శాఖల బాధ్యతను స్వీకరిస్తారు. మరో ఉప ముఖ్యమంత్రి విజయేంద్ర ప్రసాద్ యాదవ్ ఆర్థిక, ఇంధన శాఖలు సహా 8 మంత్రి వర్గాలకు సారథ్యం వహిస్తారు. ముఖ్యమంత్రి పగ్గాలను చేపట్టిన సామ్రాట్ చౌదరికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందనలు తెలియజేశారు. నూతన ముఖ్యమంత్రి సమర్థ నాయకత్వంలో బీహార్ సర్వతోముఖాభివృద్ధి చెందగలదని, తద్వారా ప్రజల ఆశయాలను తీర్చగలదని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

**INDIA OPPOSES UNSC REFORM**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణల్లో భాగంగా "రెండు అంచెల" శాశ్వత సభ్యత్వ విధానాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. అయితే, కొత్త శాశ్వత సభ్య దేశాలకు వీటో అధికారాన్ని 15 ఏళ్ల పాటు వాయిదా వేయాలన్న G4 కూటమి ప్రతిపాదనకు భారత్ మద్దతు తెలిపింది. సమానత్వం లేని సభ్యత్వాలను అంగీకరించబోమని స్పష్టం చేస్తూనే, సంస్కరణల దిశగా భారత్ ఈ రాజీ ప్రతిపాదనకు సానుకూలత వ్యక్తం చేసింది.

NSD

**ISRAEL - LEBANON ATTACK**

అమెరికా, ఇరాన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం నప్పటికీ ఇజ్రాయిల్ దక్షిణ లెబనాన్ ప్రాంతంలోని 200 కు పైగా హిజ్బుల్లా స్థావరాలపై భూతల వైమానిక దాడులను కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. దశాబ్ద కాలం అనంతరం నిన్న ఇజ్రాయిల్, లెబనాన్ అధికారుల మధ్య తొలి ప్రత్యక్ష చర్చలు జరిగినప్పటికీ ఈరోజు దాడులు కొనసాగడం గమనార్హం. 10 లక్షల మందిని నిరాశ్రయులను చేసిన యుద్ధాన్ని ముగించేందుకు లెబనాన్ ప్రయత్నిస్తుండగా, హిజ్బుల్లా నిరాయుధీకరణకు లెబనాన్ బాధ్యత వహించాలని ఇజ్రాయిల్ కోరుతోంది.

NSD

**RUSSIA - IRAN ENRICHED URANIUM**

శుద్ధి చేసిన యురేనియం నిల్వల సమస్యకు తాము పరిష్కారం చూపగలమని రష్యా విదేశాంగ మంత్రి సర్జీ లావ్రోవ్ అన్నారు. ఇరాన్ హక్కుల భంగం వాటిల్లని పద్ధతిలో ఇంధన శ్రేణి యురేనియంను తదుపరి శుద్ధి చేయడం లేదా అందులో కొంత భాగాన్ని రష్యాలో నిల్వ ఉంచేందుకు తాము సిద్ధమంటూ లావ్రో ప్రతిపాదించారు. యుద్దేతర అవసరాలకు శుద్ధి చేసిన

యురేనియం ను వినియోగించుకోవడం ఇరాన్ హక్కు అని రెండు రోజుల బీజింగ్ పర్యటనలో ఉన్న లావ్రోవ్ వ్యాఖ్యానించారు.

NSD

**CRICKET:**

ఐపీఎల్ క్రికెట్లో భాగంగా ఈ సాయంత్రం ఏడున్నరకు బెంగుళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగే పోటీలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడుతుంది.

గత రాత్రి జరిగిన పోటీలో చెన్నై సూపర్ కింగ్స్ కోల్కతా నైట్ రైడర్స్ పై 32 పరుగుల విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. చెన్నై చెట్టుకి ఇది రెండవ వరుస విజయం కాగా కోల్కతా నైట్ రైడర్స్ వరుస పరాజాయాలతో సతమతమవుతోంది.

NSD

**SJ EP-I 15.04.2026**

**EVE VP - GOVERNANCE**

Vice President C P Radhakrishnan has said that the true purpose of governance is to empower people and ensure that no one is left behind. Addressing the 72nd Founders' Day of the Indian Institute of Public Administration (IIPA) and delivering the 5th Dr Rajendra Prasad Annual Memorial Lecture on AI for Good Governance in New Delhi, Mr Radhakrishnan emphasized that no section of society and no region of the country should be excluded from development.

He noted that Artificial Intelligence is a powerful technological tool and an enabler in building a Viksit Bharat that is inclusive, efficient, and future-ready. The Vice President also highlighted the importance of equipping the entire society to effectively face future challenges. He said that in a Viksit Bharat, Artificial Intelligence will act as a bridge between policy and the people and improve public service delivery. Mr Radhakrishnan said that Artificial Intelligence is redefining governance by giving the government the ability to better understand, respond, and serve

citizens than ever before. Highlighting India's progress in the field, he noted India's national AI-powered language platform, BHASHINI, as a significant step towards inclusive governance and linguistic empowerment.

Mr Radhakrishnan also mentioned that the country ranks among the top nations globally, including a high position in global AI vibrancy rankings. He highlighted key government initiatives such as the India AI Mission, and the Anusandhan National Research Foundation, which aim to strengthen the country's technological ecosystem. The Vice President stated that Artificial Intelligence is not just a technological revolution but a human revolution. He called upon all stakeholders to harness AI as a force for good governance and to build a society that is just, inclusive, and compassionate.

Speaking on the occasion, Science and Technology Minister Dr Jitendra Singh proposed positioning the IIPA as a nodal institution for building Artificial Intelligence competencies among public sector officials and developing a curriculum for AI-driven smart governance. He said the institute could collaborate with organisations such as the Capacity Building Commission and others to design training frameworks for AI-enabled governance. The Minister also highlighted the rollout of the Saral AI portal to make complex technologies more accessible and citizen-friendly. Referring to the 10 thousand 370 crore rupees India AI Mission, he said it will strengthen research, innovation, and infrastructure to drive digital transformation in the country. Dr Singh further noted that over 1.45 crore officials have been onboarded under Mission Karmayogi, reflecting the government's push towards building a future-ready, citizen-centric bureaucracy.

**(BYTE- JITENDRA SINGH)**

**<><>VISHNU/SAUMYA/ROHAN/1755HRS**

**SJ::LAXMI EP-I 15.04.2026**

**N. BENGAL ELECTION CAMPAIGN**

In North Bengal, the election campaigns have been getting more and more intensified. The high profile leaders of all major parties are holding rallies, road shows, public meetings and door to door campaigns, trying hard to garner voter's support. Today the TMC Supremo and the Chief

Minister Mamata Banerjee held a massive road show in Siliguri. After the Siliguri Road Show she will hold another road show from Mangal Bari Bazar to Chalsa under Jalpaiguri district and address the public meeting there in the late evening. Earlier she addressed a huge public meeting at Islampur Court Ground under Uttar Dinajpur in support of party candidates. She alleged that BJP is depriving lakhs of people from their voter's rights in the name of SIR. Hitting out at BJP she said, West Bengal people never accept bulldozer rule. She expressed her confidence for being in power for the fourth consecutive term. She said her government is making all efforts to develop North Bengal.

Meanwhile, BJP senior leader and Union Home Minister Amit Shah is also in North Bengal today and addressed four public meetings in favor of party candidates. While addressing the gathering, he reminded the party manifesto regarding North Bengal development. He said a 500 bedded dedicated cancer hospital, AIIMS, IIM, IIT, Sports University and Tribal University will be established also Tea, Transport and Tourism Industry will be given much focus. He alleged that TMC government North Bengal is totally neglected and deprived from development.

Yesterday India National Congress leader Rahul Gandhi addressed a public rally at Malda. In 8 districts of North Bengal there are 54 seats. On these seats elections will be held in the first phase on April 23. The last date of the election campaign is April 21. In the first phase the election will be held in total 152 seats and in the rest 142 seats voting will be on April 29, counting will be on May 4.

**<>Ashok Chaurasia/Kurseong/MAIL/1807 HRS.**

**SJ EP-1 15.04.2026**

**GOVT-WEST ASIA BRIEF (Early)**

The government has ensured 100 per cent domestic supply of LPG across the country amid disruption during the West Asia crisis. During an inter-ministerial briefing in New Delhi today, Joint Secretary, Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said that domestic LPG supply across the country has remained normal and no dry outs has been reported. She informed online booking of LPG cylinders have reached 98 percent and over 93 percent of these delivered through OTP-based

authentication. Ms Sharma informed that over one lakh 34 thousand tonnes commercial LPG has been distributed since the mid of March. She said that four lakh fifity thousand PNG connections have been gasified and over five lakh new PNG consumers have been added. She further said that CNG for transports is being fully ensured. She added that crude inventory in the country is adequately maintained. She also informed that to curb black marketing of LPG cylinders, two thousand one hundred raids were conducted, penalising 237 distributors, and 58 LPG distributors were suspended.

**BYTE-SUJATA SHARMA**

Additional Secretary at the Ministry of Micro, Small and Medium enterprise Dr Rajneesh today informed that despite the global headwinds, there are more than 20 lakh micro, small and medium enterprises that have registered on the Udyam portal of the Ministry in the month of February and March. Dr Rajneesh said that the government is in contact with all MSME institutions amid the West Asia conflict. He highlighted that the Reserve Bank of India has increased the limit of collateral free lending from 10 lakh rupees to 20 lakh rupees to MSMEs. The Additional Secretary said that through National Small Industries Corporation more than 1.05 metric tonne of raw materials has been made available to MSMEs.

**BYTE- DR RAJNEESH**

**<><>ANAND/RISHU/SHIVANG/1548**

**INDIA OPPOSES UNSC REFORM**

India has firmly opposed the creation of a “two-tier” system of permanent membership in a reformed United Nations Security Council (UNSC), while expressing support for a compromise proposal by the G4 group to defer veto powers for new permanent members for 15 years. Speaking at the Intergovernmental Negotiations (IGN) on Security Council reforms, India’s Permanent Representative Ambassador P. Harish stressed that expanding the permanent category with veto powers is essential for any meaningful reform of the Council. He emphasized that reforms must address both the composition of the Council and the issue of veto to correct historical imbalances. India maintained that the current structure, designed over 80 years ago, no longer reflects present-day global realities. At the same time, India expressed support for

a compromise proposal put forward by the G4 nations - India, Brazil, Germany, and Japan. The proposal suggests that new permanent members would defer the use of veto powers for 15 years, pending a review.

India also reiterated its backing for the African position, which calls for granting veto powers to new permanent members as long as the provision exists. The Indian envoy noted that past efforts to regulate veto use have not been effective, pointing out that vetoes continue to be exercised frequently, often driven by national interests. Calling for comprehensive reform, India emphasised the need for clear timelines, concrete milestones, and text-based negotiations to make the Security Council more representative, equitable, and effective.

India reaffirmed its commitment to working constructively with member states to achieve long-pending reforms of the Security Council.

**REV. ADD AMIT SHAH - KOLKATA**

Senior BJP leader and Prime Minister Narendra Modi today urged the people of West Bengal to vote for BJP in the upcoming Assembly election and usher in a initiative to make "Bikoshito Poschimbongo"( Developed West Bengal). Narendra Modi has written a open letter addressed to the people of Bengal expressing greetings on the occasion of Bengali new year 1433. He said under the present ruling party and atmosphere of fear has engulfed the entire West Bengal and youths are unemployed and pressed to go other states. He assured after BJP comes to power no youth would go to outside the state for employment. Shri Modi also assured the people of Bengal that women security and safety would be given utmost importance.

**PM- SAMRAT**

Prime Minister Narendra Modi today congratulated and extended his wishes to Samrat Chaudhary on taking oath as the Chief Minister of Bihar. In a social media post, the Prime Minister said that Mr Chaudhary's energy, dedication to public service, and grassroots experience will prove extremely beneficial for the state. Expressing confidence on Mr Chaudhary's capable leadership, the Prime Minister said that Bihar will touch new heights of all-round development, while fulfilling the aspirations of the people. Meanwhile, Mr Modi also congratulated Vijay Kumar Chaudhary and Bijendra Prasad Yadav on taking oath as Deputy Chief Ministers of Bihar. Mr Modi expressed confidence that their ground-level experience and commitment to public welfare will give a new direction and momentum to state's development. The Prime Minister said that the state will

establish ever-new standards of good governance, transparency, and public welfare.